www.siridaily.com
తెలుగు డిజిటల్ న్యూస్
# సిరి
...People Voice
మంగళవారం, డిసెంబర్ 17, 2024 | సంపుటి-1 సంచిక-6 పేజీలు - 4



# శిథిల భవనం పఠనకు శాపం

## అధ్వాన్నస్థితిలో సరస్వతీ నిలయం

- సొంత భవనంలో పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కొనసాగింపు
- పక్కా భవనంలోకి మార్చాలని పాఠకుల విజ్ఞప్తి
- గ్రంథాలయ చైర్మన్ ఇలాఖాలో నెలకొన్న దుస్థితి

అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా మారింది కౌడిపల్లి శాఖ గ్రంథాలయం పరిస్థితి. సొంత భవనం కలిగి ఉన్నా ఏండ్లు గడుస్తున్నా శిథిలావస్థలో ఉన్న కమ్యూనిటీ భవనంలో శాఖ గ్రంథాలయం కొనసాగుతుంది. సుమారు పది సంవత్సరాల క్రితమే శాఖ నూతన భవనం నిర్మించినప్పటికీ అప్పటి పరిస్థితుల దృష్ట్యా గ్రంథాలయ పక్కా భవనంలో పంచాయతీ రాజ్ సబ్ డివిజన్ కార్యాలయం కొనసాగుతూ వస్తుంది. దీంతో పాఠకులకు గ్రంథాలయ భవనం ఉన్నా పాత భవనంలోనే కొనసాగడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. శిథిలావస్థలో కొనసాగుతున్న గ్రంథాలయంపై సిరిన్యూస్ ప్రత్యేక కథనం..

(సిహెచ్.రవిగౌడ్)
– కౌడిపల్లి, (సిరిన్యూస్)

వివరాలు 2లో



కట్టుదిట్టం..

# పరీక్ష ప్రశాంతం

## ముగిసిన గ్రూప్-2 పరీక్షలు

- నిబంధనలు అమలు చేయాలి
- పరీక్ష పూర్తయ్యే వరకు అభ్యర్థులను బయటికి పంపొద్దు
- అత్యవసర వైద్య సేవల కేంద్రాలు ఏర్పాటు
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, సంగారెడ్డి కలెక్టర్ వల్లూరి క్రాంతి
- పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన ఆయా జిల్లాల కలెక్టర్లు

4

### గ్రూప్–2 అభ్యర్థికి ఫిట్స్

ప్రాణాపాయం నుండి తప్పించిన ఎస్సై ఆసిఫ్ అలీ

## కాంగ్రెస్‌తోనే సంక్షేమ పాలన

- కాస్మోటిక్, డైట్ చార్జీలు పెంచాం
- బీఆర్ఎస్ నాయకులు కమీషన్ల కోసమే పాటు పడ్డారు
- ఫిషరీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్

వివరాలు 3లో



- యువతలోని నైపుణ్యాన్ని వెలికి తీయాలి
- గ్రామీణ స్థాయి నుండి అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేయాలి
- క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయి
- చదువుతోపాటు ఆటలు ముఖ్యమే
- క్రీడలకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం
- సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి, టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి
- సీఎం కప్ పోటీలు ప్రారంభించిన టిజిఐఐసీ చైర్మన్



# యువత క్రీడల్లో రాణించాలి

యువత క్రీడల్లో రాణించాలని, రాష్ట్రంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీసి జాతీయ అంతరాతీయ పోటీలకు సిద్ధం చేయడం కోసం సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెకర్ వల్లూరు క్రాంతి అన్నారు. సోమవారం జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను క్రాంతి వల్లూరు లాంఛనంగా ప్రారంభించారు. టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంగారెడ్డి టౌన్(సిరిన్యూస్)

4

## టీచర్లకు ఇచ్చిన హామీలు విస్మరించిన సర్కార్

- హామీలు అమలు చేయకుంటే పెద్దఎత్తున ఉద్యమిస్తాం
- టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు యాదగిరి
- హామీలు అమలు చేయాలని అడిషనల్ కలెక్టర్ కు వినతి

3

## జిల్లా కోర్టులో నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ

ఆవిష్కరించిన జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర

2

## ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

మార్చి 5 నుంచి 25 వరకు పరీక్షలు

2

## ఈతకు వెళ్లి యువకుడు మృతి

**కోహీర్, డిసెంబర్ 16 (సిరిన్యూస్):** ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు చెక్ డ్యాంలో మునిగి యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా ధారూర్ జాతర స్థలంలో ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు అందించిన సమాచారం ప్రకారం మృతుడు ముక్కరిగారి రోహిత్ అలియాస్ మాస్ (20) కోహీర్ పట్టణంలోని లాలాకుంట నివాసి. స్థానికంగా డీజే బృందంతో కలసి పని చేస్తు కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉన్నాడు. ఆదివారం వికారాబాద్ జిల్లా దారురు లో జరిగే కాలనీ వాసులకు సంభందించిన పుట్టు వెంట్రుకల కార్యక్రమానికి స్నేహితులతో కలిసి వెళ్ళాడు. పక్కనే ఉన్న చెక్ డ్యాంలో సరదాగా ఈతకు దిగి గల్లంతయ్యాడు. గజ ఈతగళ్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టగా 24 గంటల తరువాత సోమవారం ఉదయం రోహిత్ శవం వెలికి తీశారు. వికారాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం శవాన్ని కుటుంబ సభ్యులకు అపగించి తండ్రి ముక్కరిగారీ శరత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

**చేగుంట, డిసెంబర్ 16 (సిరిన్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణ కేంద్రం వట్టుర్ గ్రామ శివారులో బైక్ ను జేసీబీ ఢీకొట్టడంతో వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన వివరాలు ఇలా వున్నాయి. కొంతన్పల్లి గ్రామానికి చెందిన బట్టు వెంకటేష్ బైక్‌పై వెళ్తుండగా వట్టూరు వద్ద జేసీబీ వాహనం ఢీకొట్టింది. దీంతో అతని కాలు విరిగి దూరంగా పడింది. పట్టణ కేంద్రంలో ఇంతకుముందు జరిగిన రోడ్డు ప్రమాదం మరువక ముందే మళ్లీ ఇలా జరగడంతో ద్విచక్ర వాహనదారులు భయపడుతున్నారు , సంఘటన స్థలానికి చేరుకున్న తూప్రాన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## హద్నూర్ ఎస్.ఐపై డీఎస్పీకి ఫిర్యాదు

***వడ్డీ గ్రామ దళితులను బెదిరిస్తున్నారని ఆరోపణ***

**జహీరాబాద్, డిసెంబర్ 16 (సిరిన్యూస్):** దళితులపై హద్నూర్ ఎస్.ఐ బెదిరింపులు చేస్తున్నారని ఆరోపిస్తూ వడ్డీ గ్రామ దళితులు డీఎస్పీకి సోమవారం ఫిర్యాదు చేశారు. వడ్డీ గ్రామంలో ఎన్నో ఎండ్లుగా తమ ప్లాట్లు పెంట కుక్కలు వేసుకుంటే, ప్రస్తుతం పెంట కుప్పలు తీసివేయాలని హద్నూర్ ఎస్సై బెదిరింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. సోమవారం న్యాల్కల్ మండలంలోని వడ్డీ గ్రామానికి చెందిన ఎస్సీ మాల కులస్తులు జహీరాబాద్ డిఎస్పి కి ఫిర్యాదు చేశారు. తమ పూర్వీకుల నుంచి ప్లాట్లు తమవని, ప్లాట్లలో ఉన్న పెంట కుప్పలు తీయకపోతే కేసులు నమోదు చేస్తానని బెదిరిస్తున్నారని ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన కొంతమంది రాజకీయ నాయకులకు మద్దతుగా ఎస్సై తమను బెదిరిస్తున్నారని వారు ఆరోపించారు. సివిల్ వివాదాలలో తలదూరుస్తున్న ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## ప్రయాణికుల పడిగాపులు

**హత్నూర, డిసెంబర్ 16(సిరిన్యూస్)** సమయానికి బస్సులు రాక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని దౌల్తాబాద్ బస్టాండ్ లో సోమవారం ప్రయాణికులు గంటల తరబడి బస్సుల కోసం నిరీక్షించారు.దౌల్తాబాద్ నుండి పటాన్ చెరు పట్టణానికి వెళ్ళే బస్సులు సమయానికి రాక పోగా సుమారు 2 గంటలు బస్సులు పత్తా లేకపోవడంతో ప్రయాణికులు నానా అవస్థలు పడ్డారు. సంగారెడ్డి, నర్సాపూర్,గజ్వేల్,జోగిపేట ప్రాంతాలకు వెళ్లే బస్సులు పదుల సంఖ్యలో వచ్చి పోగా పటాన్ చెరు వెళ్ళే బస్సులు మాత్రం రెండు గంటలైనా రాకపోవడం పట్ల ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆర్టీసి అధికారులు స్పందించి పటాన్ చెరు వెళ్ళే బస్సులను సమయానుకూలంగా నడిపే విధంగా చూడాలని ప్రయాణికులు కోరారు.

- **సొంత భవనంలో పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కొనసాగింపు**
- **పక్కా భవనంలోకి మార్చాలని పాఠకుల విజ్ఞప్తి**
- **గ్రంథాలయ చైర్మన్ ఇలాఖాలో నెలకొన్న దుస్థితి**



# శిథిల భవనం పఠనకు శాపం

## అధ్వాన్నస్థితిలో సరస్వతీ నిలయం

**కౌడిపల్లి, డిసెంబర్ 15 (సిరిన్యూస్)** కౌడిపల్లి మండలంలో మొత్తం 29 గ్రామపంచాయతీలు ఉన్నాయి. మొత్తం సుమారు 30 వేలకు పైగా జనాభా కలిగివున్న మండల కేంద్రం కౌడిపల్లిలో మాత్రమే గ్రంథాలయం కలిగి ఉంది. ఆ గ్రంథాలయం గ్రామంలో మారుమూలకు ఉండడంతో మండల వ్యాప్తంగా పాఠకులకు తెలియకుండా పోయింది. అది నేడు పూర్తిగా శిథిలవస్థలో ఉంది. మండల కేంద్రమైన కౌడిపల్లిలో 1985 సంవత్సరంలో కొత్త కాలనీలో కమ్యూనిటీ భవనంలో శాఖ గ్రంథాలయం ప్రారంభించారు. కాలక్రమేన పాఠకులు, సభ్యత్వం, పుస్తకాల సంఖ్య పెరుగుతున్న తరుణంలో 2014 సంవత్సరంలో కొత్త భవనం నిర్మాణం చేపట్టారు. మండల తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో గ్రంథాలయం సొంత భవనం నిర్మాణం పూర్తి అయింది. అయితే 2015 లో మండలానికి కొత్తగా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ సబ్ డివిజన్ రావడంతో నూతనంగా నిర్మించిన గ్రంథాలయంలో సబ్ డివిజన్ కార్యాలయాన్ని కొనసాగిస్తున్నారు.

### భవనం ఉన్నా వినియోగం సున్నా..

సుమారు పది సంవత్సరాలు పైగా గడుస్తున్నాపీఆర్ సబ్ డివిజన్ కార్యాలయాన్నికొనసాగించటంతో పాత గ్రంథాలయ భవనం శిథిలావస్థకు చేరుకుంది . దీంతో అరకొర వసతుల మధ్య కొనసాగుతున్న గ్రంథాలయంతో పాఠకులకు శాపంగా మారింది. ఇది వరకు శాఖ గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉండడంతో పాటూ సౌకర్యాలు బాగుండడంతో పాఠకులకు, పబ్లిక్ ఎగ్జామ్స్ ప్రిపేర్ అయ్యేవారు .కానీ భవనం శిథిలావస్థకు చేరడంతో వసతులు బాగాలేక పాఠకులు, నిరుద్యోగ యువత మెదక్ తదితర ప్రాంతాలకు వెళ్తున్నారు.



### ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.. తాటి ఆంజనేయులు బూర్గుగడ్డ



శిథిలావస్థకు చేరిన భవనంలో చదవాలంటే చాలా ఇబ్బందిగా ఉంది భవనం పెచ్చులుడుతుంది గదిలో కూర్చొని చదువలంటే భయంగా ఉంది.వెంటనే సొంత భవనంలో కి మారిస్తే బాగుంటుంది. గతంలో తాను ఎస్సై పోటీ పరీక్షలకు హాజరయ్యానని కేవలం నాలుగు మార్కులతో ఉద్యోగం కోల్పోయానన్నారు. అదే కౌడిపల్లి గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటే కొంచెం నాకు ఉపయోగంగా ఉండేది.

### అందరికీ అందుబాటులో ఉండాలి... ఎం.పుండరీకం గౌడ్, విశ్రాంత ఉపాధ్యాయులు, కౌడిపల్లి



అందరికీ విజ్ఞానాన్ని అందించే విజ్ఞాన భాండాగారాలు మారుమూలన ఉంటే పాఠకులకు ఇబ్బందులు తలెత్తుతాయి. కౌడిపల్లిలో గ్రంథాలయం ఉన్నా అది మారుమూలకు ఉండడంతో పాఠకులకు తెలియకుండా పోయింది. అదే అందరికీ అందుబాటులో ఉండే ప్రదేశంలో ఉంటే అందరికీ ఉపయోగపరంగా ఉంటుంది. వెంటనే పాత భవనం నుండి కొత్త భవనంలోకి మారిస్తే బాగుంటుంది.

### ఇబ్బంది లేకుండా చేస్తా..సుహాసినీ రెడ్డి, చైర్మన్ జిల్లా గ్రంథాల సంస్థ

కౌడిపల్లి గ్రంథాలయ భవనం శిథిలావస్థకు చేరిందని, దాన్ని కొత్త భవనంలోకి మార్చాలని ప్రయత్నిస్తున్నాం. తన స్వగ్రామం కావడంతో కచ్చితంగా సంబంధిత అధికారులతో చర్చించి కొత్త భవనంలోకి గ్రంథాలయాన్ని మారుస్తాం. అలా గే అన్ని హంగులతో అందరికీ ఉపయోగపడే విధంగా అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచుతాం.



## సరస్వతీ శిశుమందిర్ లో ఘనంగా విజయ దీవస్

**సంగారెడ్డి టౌన్, డిసెంబర్ 16(సిరిన్యూస్)** సంగారెడ్డి పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో ఘనంగా విజయ దీవస్ కార్యక్రమం జరుపకున్నారు. కార్యక్రమంలో యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణుగోపాల్ హాజరై మాట్లాడుతూ 1971 డిసెంబర్ 3 నుండి డిసెంబర్ 16 వరకు పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో మన దేశం తరపున యుద్ధంలో పోరాడి ఘన విజయం సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కూన వేణు మాజీ సైనికులు డి.రాములు, మానిక్ గౌడ్ , ప్రభాకర్, లక్ష్మి నారాయణ, దశరథ్, సురేష్, కృష్ణలను విజయ్ దివస్ సందర్భంగా పాఠశాలలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు అక్కల శివరాములు, ప్రధానాచార్యులు నరసింహ గౌడ్, ఆచార్యులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కోర్టులో నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ

***ఆవిష్కరించిన జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర***

**సంగారెడ్డి టౌన్, డిసెంబర్ 16(సిరిన్యూస్)** సంగారెడ్డి బార్ అసోసియేషన్ లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన న్యాయవాదుల దైనందిన (డైరీల) వితరణ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర హాజరై న్యాయవాదులకు డైరీలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ. విష్ణువర్ధన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు సూర్ రెడ్డి, అంబరీష్, రమేష్, అశోక్, ఆంజనేయులు, లలిత, మాధవి, వీర మహేందర్, నిజామోద్దీన్, జ్ఞానోబా, పెంటయ్య, రమాదేవి, వినోద్ కుమార్, విజయ్ కుమార్ మరియు సీనియర్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# టీచర్లకు ఇచ్చిన హామీలు విస్మరించిన సర్కార్

- హామీలు అమలు చేయకుంటే పెద్దఎత్తున ఉద్యమిస్తాం
- టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు యాదగిరి
- హామీలు అమలుచేయాలని అడిషనల్ కలెక్టర్ కు వినతి

మెదక్, డిసెంబర్ 16(సిరిన్యూస్)ః

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయినా విద్యారంగానికి, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొంగోటి యాదగిరి, వెంకట్రామి రెడ్డి లు విమర్శించారు. టీచర్లకు ఇచ్చిన హామీలు అమలుచేయాలనీ డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీచర్ల కు ఇచ్చిన హామీలు నేటికీ నెరవేర్చకపోవడం దారుణమన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఉపాధ్యాయులకు హామీ ఇచ్చిన ప్రకారం రెండు సంవత్సరాలుగా పెండింగులో ఉన్న అన్ని రకాల బిల్లులను సత్వరమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఇక నుంచి ఎప్పటి బిల్లులు అప్పుడే చెల్లించాలన్నారు.ఉద్యోగ విరమణ పొందిన వారికి ఇవ్వాల్సిన చెల్లింపులు వెంటనే అందజేయాలని వారు డిమాండ్ చేశారు.జి.ఓ.317 వల్ల స్థానికత కోల్పోయిన అందరిని బేషరతుగా సొంత జిల్లాలకు పంపాలన్నారు. పెండింగులో ఉన్న డి.ఏ లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో పిఆర్సి అమలు చేస్తామని మోసం



చేసిందన్నారు.సీపీఎస్ ను రద్దు చేస్తామన్న వాగ్దానాన్ని ఇప్పటికైనా నిలుపుకోవాలని డిమాండ్ చేశారు.విద్యారంగానికి బడ్జెట్ లో 15 శాతం నిధులు కేటాయించి పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సంగయ్య, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 18న సంగారెడ్డిలో జాబ్ మేళా

**సంగారెడ్డి టౌన్, డిసెంబర్ 16(సిరిన్యూస్)** జిల్లాలో నిరుద్యోగులకు జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 18న ఉదయం 11 గంటల నుండి జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి అనిల్ కుమార్ ఒక ప్రకటనలు తెలిపారు. హెటిరోల్యాబ్ లిమిటెడ్ -2లో మొత్తం ఖాళీలు 150 ఉండ గా, ప ది, ఇంటర్, డిగ్రీ, బీకాం, ఎంఎస్సీ కెమిస్ట్రీ చ దివిని వారు అర్హుల ని చెప్పారు. ఈ పోస్టుల కు వయస్సు 18 - 25 ఏళ్ళ వరకు ఉండాలన్నారు. వేతనం రూ.10,500 నుంచి రూ.17,800, వరకు ఉంటుందని ఆసక్తిగల అభ్యర్థులు జాబ్ మేళాకు హాజ రుకావాల ని, జాబ్ మేళాకు వచ్చే అభ్యర్థులు స్ట డీ స ర్టిఫికెట్లు, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డ్, నివాస ప త్రం తీసుకొని రావాలని పి. అనిల్ కుమార్ తెలిపారు.



## గోరక్ష మహా పాదయాత్ర

### స్వాగతం పలికిన అయ్యప్ప స్వాములు

**రామాయంపేట, డిసెంబర్ 16(సిరి న్యూస్)** గోరక్షణ, భూ రక్షణ, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, గోమాత లేనిదే మానవమనగడ లేదని బాలకృష్ణ గురుస్వామి అన్నారు. గోవుల రక్షణ కోసం అఖిల భారత గో సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన గో రక్ష మహాపాద యాత్ర మెదక్ జిల్లా రామాయంపేట చేరుకుంది. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు బాలకృష్ణగురుస్వామి గోమాతతో చేస్తున్న పాదయాత్రకు స్థానిక అయ్యప్ప స్వాములు గణేష్ స్వాగతం పలికారు. సిద్దిపేట చౌరస్తా వద్ద గోమాతకు మంగళహారతులతో స్వాగతం పలికి డప్పు వాయిద్యాల మధ్య ర్యాలీ నిర్వహించారు. అయ్యప్ప దేవాలయం వరకు ఈ పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఎరువులు క్రిమిసంహారక మందులు వాడడం వల్ల విషతుల్యమైన ఆహారం తింటున్నామని తద్వారా ఎంతోమంది అనారోగ్యాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ప్రతిరోజు 50వేలకు పైగా ఆవులు వధకు గురవుతున్నాయని , గోవులను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. నేటికీ 81 రోజులపాటు ఈ పాదయాత్ర పూర్తయిందని 2530 కిలోమీటర్లు పాదయాత్ర చేసినట్టు ఆయన తెలిపారు పాదయాత్రకు స్వాగతం పలికిన అయ్యప్ప స్వాములకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ గురుస్వామి, మర్కు నగేష్ గురుస్వామి. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు పబ్బ సత్యనారాయణ, స్థానిక అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# గీతంలో ప్రమాణ సెక్రటేరియట్ ప్రారంభం

**పటాన్‌చెరు, డిసెంబర్ 16(సిరిన్యూస్)** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్ లో సోమవారం ప్రమాణ-2025 సచివాలయాన్ని గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు ప్రారంభించారు. గీతంలో ప్రతియేటా సాంకేతిక-సాహిత్య-నిర్వహణల మేలుకలయికగా నిర్వహించే మూడు రోజుల పండుగకు సన్నాహకంగా ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. సాంకేతిక శిక్షణ, ఉపన్యాసాలు, పోటీలతో పాటు ర్యాంప్ వాక్, సింఫోనీ, కన్సర్ట్, బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్, కార్నివాల్, పలు యాజమాన్య మెళకువలను నేర్పే పోటీల సమాహారంగా ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ప్రమాణ కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా ప్రొఫెసర్ డీ.ఎస్.రావు మాట్లాడుతూ, నూతన సాంకేతికత మేళవింపుతో కార్యక్రమాలను ఎంపిక చేసి, ఇతర కళాశాలల విద్యార్థులు విరివిగా పాల్గొనేలా వాటిని రూపొందించమని సూచించారు. రోబోటిక్స్, ఈ-యంత్ర, హ్యాకథాన్, డిజైన్ పోటీలతో పాటు ఇతరత్రా కార్యక్రమాలను అత్యాధునిక సాంకేతికతతో ఉండేలా చూడాలన్నారు. ప్రచారం విద్యార్థులను ఆకర్షిస్తుందని ఎక్కువ మంది పాల్గొంటేనే మన ఉత్సవ ప్రతిష్ఠ ఇనుమడిస్తుందని చెప్పారు. గీతం,



హైదరాబాద్ లో ఉన్న ఏడు స్కూళ్ల (టెక్నాలజీ, మేనేజ్‌మెంట్, సైన్స్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్, హ్యూమానిటీస్, పబ్లిక్ పాలసీ) విద్యార్థులందరూ పెద్దయెత్తున పాల్గొనేలా కార్యక్రమాలకు రూపకల్పన చేయాలని రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ సూచించారు. గత ఉత్సవాల కంటే ఈ ఏడాది ప్రమాణ-2025 మేటిగా ఉండేలా తీర్చిదిద్దమని ప్రమాణ నిర్వాహకుడు డాక్టర్ పి.త్రినాథరావు సలహా ఇచ్చారు. గీతం బీస్కూల్ ఇన్ ఛార్జి డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా, డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ ప్రతినిధులు తదితరులు ప్రమాణ-2025 కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొని, విజయవంతం కావాలని అభిలషించారు.

## జప్తినాచారంలో హైనా కలకలం

కొండపాక, డిసెంబర్ 16 (సిరిన్యూస్)ః

కొండపాక మండలం జప్తి నాచారం గ్రామంలో గొర్రె పొట్టేలు పై హౌనా దాడి చేసిన సంఘటన సోమవారం వెలుగు చూసింది. జప్తినాచారం గ్రామానికి చెందిన యామ ఉప్పలయ్య బావి దగ్గర ఆవుల షెడ్డు పక్కన ఉన్న గొర్రె పొట్టేలు పై హైనా దాడి చేసి చంపేసింది. ఈ విషయాన్ని ఫారెస్ట్ అధికారులకు తెలుపగా, ఫారెస్ట్ అధికారులు వచ్చి చనిపోయిన గొర్రె పొట్టేలును పోస్టుమాష్టం కొరకు తీసుకెళ్లారని తెలిపారు. ఆదివారం దూడ పైన, సోమవారం గొర్రె పొట్టేలు పైన హైన దాడి చేసి చంపిందని రైతులు తెలిపారు. ఈ విధంగా రోజుకు ఒక్క జంతువుపై హైనా దాడి చేయడం వల్ల అక్కడ చుట్టుపక్కల ఉన్న రైతులు భయాందోళనకు గురవుతున్నామని తెలిపారు.

# కాంగ్రెస్ తోనే సంక్షేమ పాలన

- కాస్మోటిక్, డైట్ చార్జీలు పెంచాం
- బీఆర్ఎస్ నాయకులు కమీషన్ల కోసమే పాటు పడ్డారు
- ఫిషరీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్

**సిద్దిపేట, డిసెంబరు 16 (సిరిన్యూస్):**

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ మరియు డైట్ చార్జీలను పెంచడం జరిగిందని రాష్ట్ర ఫిషరీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ అన్నారు. సోమవారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గురుకుల హాస్టల్ను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడిందని అన్నారు. హాస్టల్ విద్యార్థుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడితే బి.ఆర్.ఎస్ నాయకులు తమ కాంట్రాక్టర్లు కమిషన్ల కోసమే పాటు పడ్డారని విమర్శించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి హాస్టల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



## ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

### మార్చి 5 నుంచి 25 వరకు పరీక్షలు

**సంగారెడ్డి టౌన్, డిసెంబర్, 16(సిరిన్యూస్ )** తెలంగాణలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. మార్చి 5వ తేదీ నుండి 25 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. మార్చి 5న సెకండ్ లాంగ్వేజ్ పేపర్-1, 7న ఇంగ్లిష్ పేపర్-1, 11న మ్యాథ్స్ పేపర్ -1A, బోటనీ పేపర్-1, పొలిటికల్ సైన్స్ పేపర్-1, 13వ తేదీన మ్యాథ్స్-1B, జువాలజీ పేపర్-1, హిస్టరీ పేపర్-1, 17న ఫిజిక్స్ పేపర్-1, ఎకనమిక్స్ పేపర్-1, 19న కెమిస్ట్రీ పేపర్-1, కామర్స్ పేపర్-1 పరీక్షలు నిర్వహించనున్నారు. అలాగే ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్షలు మార్చి 6న సెకండ్ లాంగ్వేజ్ పేపర్-2, 10వ తేదీన ఇంగ్లిష్ పేపర్-2, 12న మ్యాథ్స్ పేపర్-2A, బోటనీ పేపర్-2, పొలిటికల్ సైన్స్ పేపర్-2, 15న మ్యాథ్స్-2B, జువాలజీ పేపర్-2, హిస్టరీపేపర్-2, 18న ఫిజిక్స్ పేపర్-2, ఎకనమిక్స్ పేపర్-2, 20వ తేదీన కెమిస్ట్రీ పేపర్-2, కామర్స్ పేపర్-2 పరీక్షలు నిర్వహించనున్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

## సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి, టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



**సంగారెడ్డి టౌన్, డిసెంబర్ 16 (సిరి న్యూస్)** రాష్ట్రంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీసి జాతీయ అంతర్జాతీయ పోటీలకు సిద్ధం చేయడం కోసం సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా స్టేడియంలో జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను, ఎన్‌సీసీ విద్యార్థుల, క్రీడాకారుల కవాతు, గౌరవ వందనం స్వీకరించిన అనంతరం టార్చ్ వెలిగించి సీఎం కప్ క్రీడలను క్రాంతి వల్లూరు లాంఛనంగా ప్రారంభించారు. టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. టాస్ వేసి కబడ్డీ పోటీలను ప్రారంభించిన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, వాలీబాల్ ఆటను టాస్ వేసి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రారంభించారు.ఈ సందర్భంగా క్రీడాకారులనుద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలకు 27 మండలాలు ,8 మునిసిపాలిటీలు క్రీడలలో పాల్గొనడం జరిగిందన్నారు .వాటిలో ఖో ఖో ,కబడ్డీ ,యోగా ,చెస్ లలో 1000 మంది క్రీడా కారులు పాల్గొనడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం ఉన్న క్రీడాకారులు ఎంతో మంది ఉన్నారని వారికి అవకాశాలు లేక వారి ప్రతిభ ప్రపంచానికి తెలియకుండా పోయిందన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి వారిని జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులు రూపొందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. క్రీడలు మానసికల్లాసానికి శరీర దృఢత్వానికి క్రమశిక్షణకు తోడ్పడుతాయన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు చదువులో కూడా ప్రతిభ కనబరుస్తారన్నారు. టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు పండుగ వాతావరణంలో ప్రారంభమయ్యాయని అన్నారు. ఈ టోర్నమెంట్ ముఖ్య ఉద్దేశం గ్రామీణ యువతలోని ప్రతిభను వెలికితీయడం. ప్రతిభావంతులను రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లడం ద్వారా దేశానికి పతకాలు సాధించడమే ప్రభుత్వ లక్ష్యం అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ మనోజ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, జిల్లా లైజనింగ్ ఆఫీసర్ ఫర్ స్టేట్ లెవెల్, టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు జావిద్ అలీ, స్కూల్ గేమ్స్ జిల్లా సెక్రెటరీ అమూల్యమ్మ, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు,పీడీలు, పీఈటీలు, డీఎస్ఏ సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.



## శివాలయంలో మైనంపల్లి పూజలు

**రామాయంపేట, డిసెంబర్ 16:(సిరి న్యూస్)**రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామంలో ఉన్న శివాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సోమవారం రోజు ఆలయంలో శివునికి అభిషేకము చేసి ప్రత్యేక పూజలు చేశారు. శివుని ఆశీస్సులతో గ్రామంలో అందరికీ మంచి జరగాలని కోరుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు టిపిసిసి కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు,అల్లాడి వెంకటేష్,రమేష్ రెడ్డి,నాగులు, జహీరుద్దీన్, బొట్ల బాబు, శ్రీధర్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శివాలయం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కళాశాలల్లో మత వేడుకలు నిషేధించాలి

### ఏబీవీపీ నాయకుల డిమాండ్

**రామాయంపేట, డిసెంబర్ 16(సిరి న్యూస్)** విద్యార్థులకు సంబంధించిన కళాశాలలో క్రిస్మస్ కు సంబంధించిన వేడుకలను నిర్వహించడం మానుకోవాలని స్థానిక ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రామయంపేట పట్టణంలోని ఒక కళాశాలలో క్రిస్మస్ కు సంబంధించిన వేడుకలను నిర్వహించడం పట్ల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందులో కేవలం ఒక మతానికి సంబంధించిన వారే కాకుండా అన్ని మతాలకు కులాలకు సంబంధించిన వారు ఉంటారని దృష్టిలో పెట్టుకొని పండుగ వేడుకలను నిలిపివేయాలని వారు విజ్ఞప్తి చేశారు. నేడు రాష్ట్రంలో పలు కళాశాలలో హాస్టల్లో ఇందుకు సంబంధించి వేడుకలు నిర్వహిస్తున్నారని వీటిని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో క్రిస్మస్ వేడుకలకు సంబంధించి కార్యక్రమాలు నిర్వహించి కళాశాలలు ఇతర విద్యార్థి సంస్థలపై సంబంధిత చర్యలు తీసుకోవాలని కోరారు. లేకుంటే ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.



# కట్టుదిట్టం పరీక్ష ప్రశాంతం



**మెదక్ ప్రతినిధి, డిసెంబర్ 16(సిరిన్యూస్)** మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న గ్రూప్ 2 పరీక్షా కేంద్రాలను సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 16పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణలో నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని ఇన్విజిలేటర్స్, చీఫ్ సూపరింటెండెట్లుకు సూచించారు. పరీక్ష పూర్తి అయ్యే వరకు అభ్యర్థులను బయటికి పంపొద్దని ఆదేశించారు. అత్యవసర వైద్య సేవలకు అన్ని కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవల కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రూప్ 2 పరీక్ష పరీక్షకు జిల్లాలో మొత్తం 5,855 మంది అభ్యర్థులకు గాను, రెండో రోజు ఉదయం సెషన్ లో 2,815 మంది హాజరు కాగా, 3040 మంది గైర్హాజరు అయ్యారని, 5,855.అభ్యర్థులకు గాను, మధ్యాహ్నం సెషన్ లో 2,809 పరీక్ష రాయిగా, 3046 మంది గైర్హాజరు అయ్యారని వివరించారు. జిల్లాలో గ్రూప్-2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు. కలెక్టర్ వెంట మెదక్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, ఎగ్జామినేషన్ సెంటర్ ఇంచార్జ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్, అదనపు కలెక్టర్

**సంగారెడ్డి టౌన్, డిసెంబర్ 16(సిరిన్యూస్)** సంగారెడ్డి జిల్లాలో 41 పరీక్ష కేంద్రాలలో ఆది, సోమవారాలలో నాలుగు సెషన్లలో జరిగిన గ్రూప్2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. జిల్లాలో 41 పరీక్ష కేంద్రాలలో 15218 మంది అభ్యర్థులకు గాను మొదటి రోజు మొదటి సెషన్ పరీక్షకు 47.4 శాతం మంది అభ్యర్థులు రెండవ సెషన్ పరీక్షకు 47.3 శాతం మంది అభ్యర్థులు, సోమవారం జరిగిన సోమవారం ఉదయం జరిగిన మూడవ సెషన్ పరీక్షకు 47.3 శాతం మంది అభ్యర్థులు, మధ్యాహ్నం జరిగిన నాలుగవ సెషన్ పరీక్షకు 47.3 శాతం మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగాయి. సోమవారం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని వీరభద్ర నగర్ లోని ఎస్వీ జూనియర్ కళాశాల, నల్సాబ్ గడ్డ లోని సాహితి పాఠశాల పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులను, అభ్యర్థుల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లో మౌలిక సదుపాయలతో పాటు వైద్య సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు. గ్రూప్ 2 పరీక్షలు ప్రశాంతంగా ముగియడానికి ఏర్పాట్లు చేసిన అధికారులను పోలీసు సిబ్బందిని కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు.



## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి

**సంగారెడ్డి టౌన్, డిసెంబర్ 16(సిరిన్యూస్)** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 58 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తన ఛాంబర్ లోను, సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ మాధురి , ట్రైనీ కలెక్టర్ మనోజ్, డి ఆర్ ఓ పద్మజ రాణి అర్జీలు స్వీకరించారు. కాగా అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## గ్రూప్–2 అభ్యర్థికి ఫిట్స్

### ప్రాణాపాయం నుండి తప్పించిన ఎస్సై ఆసిఫ్ అలీ

**పటాన్ చెరు, డిసెంబర్ 16 (సిరి న్యూస్):** గ్రూప్ 2 పరీక్ష రాస్తున్న అభ్యర్థికి ఫిట్స్ వచ్చిన సంఘటన పటాన్చెరు డివిజన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం లక్ష్మి నగర్ గ్రామానికి చెందిన నగేష్ గ్రూప్ 2 పరీక్ష రాసేందుకు సోమవారం ఉదయం పటాన్చెరు డివిజన్ పరిధిలోని డిగ్రీ కళాశాలకు చేరుకున్నారు. పరీక్షకు హాజరై నాలుగో పేపర్ రాసే సమయంలో ఆకస్మాత్తుగా ఫిట్స్ కు గురయ్యాడు. వెంటనే గమనించిన పరీక్ష సిబ్బంది బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులకు సమాచారం అందించారు. అక్కడే విధుల్లో ఉన్న ఎస్ఐ ఆసిఫ్ అలి తక్షణమే స్పందించి.. మూడవ అంతస్తు నుండి నగేష్ ను తన భుజంపై మోసుకొని వచ్చి.. పటాన్చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించాడు. ప్రథమ చికిత్స అనంతరం.. సంగారెడ్డి లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అభ్యర్థి నగేష్ కు గుండెపోటు కాకపోవచ్చని ఫిట్స్ వ్యాధి ఉండవచ్చని వైద్యులు అభిప్రాయం వ్యక్తం చేశారు. తక్షణమే స్పందించి.. సకాలంలో వైద్యం అందించేలా కృషి చేసిన ఎస్ఐ ఆసిఫ్ అలీ ని ప్రతి ఒక్కరూ అభినందించారు.



Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.